ప్రజాశక్తి

గురువారం 9 మే 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఉదయగిరికి నేతలు మారారు.. జనం రాతలు మారలే..!

- 7 సార్లు కాంగ్రెస్
- 2సార్లు టిడిపి
- 5సార్లు ఇండిపెండెంట్లు , బిజెపి
- 1952-2024 ఎన్నికల రివ్యూ

ఎం. వెంకయ్యనాయుడు

మాదాల జానకీరాం

కంభం విజయరామిరెడ్డి

మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

బొల్లినేని రామారావు

మేకపాటి రాజమోహన్‌రెడ్డి

ఉదయగిరి మెట్ట ప్రాంతం. ఇక్కడ ప్రజలు నేతలను ఐదేళ్లకు ఒకసారి నేతలను మార్చారు. జనం రాతలు మాత్రం మారలేదు. కాంగ్రెస్‌పార్టీయే ఎక్కువ సార్లు ఇక్కడ గెలిచింది. ఏడు సార్లు కాంగ్రెస్, రెండు సార్లు టిడిపి, ఐదు సార్లు ఇండిపెండెంట్లు, విజయం సాధించారు. ఎక్కువ సార్లు మేకపాటి సోదరులు ఇక్కడ నుంచి ఎన్నికయ్యారు. నియోజకవర్గానికి చెప్పుతోతగ్గ ఒక్క ప్రాజెక్టు తీసుకురాలేదు. మేకపాటి సోదరులు ఆస్తులు పెంచుకున్నారు తప్ప, ఉదయగిరి అభివృద్ధికి చేసిందేమి లేదనే విమర్శలున్నాయి.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఉదయగిరి జిల్లాలో ఒక మూలన విసిరేసినట్లు ఉంటే నియోజకవర్గం. 1952లో జరిగిన ఎన్నికల్లో కోవి రామయ్య చౌదరి (కెఎంపిపి) కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసిన బెజవాడ గోపాల్‌రెడ్డిపై విజయం సాధించారు. 1955లో జరిగిన ఎన్నికల్లో షేక్ మౌలా (కాంగ్రెస్) సిపిఐ నుంచి పోటీచేసిన కె.జి రెడ్డిపై గెలిచారు. 1962లో పులి వెంకటరెడ్డి (కాంగ్రెస్) సిపిఐ నుంచి పోటీచేసిన ఎస్.పి.రెడ్డి పై గెలిచారు. 1967 జరిగిన ఎన్నికల్లో ధనేకుల నరసింహం (ఇండి) కాంగ్రెస్ నుంచి పోటీచేసిన కోవి రామయ్య చౌదరిపై విజయం సాధించారు. 1972 జరిగిన ఎన్నికల్లో పి.చెంచురామయ్య (కాంగ్రెస్) ఇండిపెండెంట్ అభ్యర్థి ఎం.తిమ్మయ్యపై విజయం ▶ 2లో

ఒక్క ఓటు..పోరాటానికి శక్తినిస్తుంది..!

- ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోండి
- కమ్యూనిస్టులు లేని సభ నిస్సారం
- కె.రాజు ఉన్నతమైన వ్యక్తి
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజలు వేసే ఒక్క ఓటు సిపిఎం పోరాటాలకు శక్తి నిస్తుందని, కమ్యూనిస్టులు లేని శాసనసభ నిస్సారంగా కనిపిస్తోంది, ప్రజల తరపున పోరాటం చేసే వ్యక్తులను ఆదరించాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. బుధవారం రాత్రి ఇండియా బ్లాక్ అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ నెల్లూరు నగరంలోని నర్తకి సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికల్లో రెండు కూటముల మధ్య పోటీ జరుగుతుం దన్నారు. వైసిపి, టిడిపిలు బిజెపికి తొత్తులుగా మారాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు ఇద్దరు కలిసి పార్లమెంట్‌లో ఓటు వేస్తున్నారని, ఇక్కడ కథలు చెబుతున్నారన్నారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపితో ఆ రెండు పార్టీలు జత కట్టాయని విమర్శించారు. ప్రత్యేక హోదా, కడప ఉక్కు పరిశ్రమ, విశాఖపట్నం రైల్వేజోన్, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు ఏ విషయంలోనూ బిజెపి సహకారం అందివ్వలేదన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి వేల కోట్లు ఇస్తామని చెప్పారని అది కూడా నీటి మూటలుగానే

బహిరంగ సభలో మాట్లాడుతున్న బివి రాఘవులు

మిగిలిపోయాయన్నారు. పది సంవత్సరాల కాలంలో రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి టిడిపి, వైసిపిలు దోస్తులుగా ఉన్నార న్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాని కారణంగా పరిశ్రమలు అభివృద్ధి చెందలేదని, యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు రాలేదన్నారు. రాష్ట్రం 30 సంవ త్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. అమరావతి రాజధాని విషయంలో అన్ని పార్టీలు ఆమోదం తెలిపాయని, 2014లో చంద్రబాబునాయుడు చిత్రాలు చూపించారని, పూర్తి చేయలేకపోయారన్నారు. 1500 ఎకరాల రాజధాని నిర్మాణానికి సరిపోదని, 35 వేల ఎకరాలు ఎందుకన్నారు. ఐదు సంవత్సరాలు కేంద్రంలో టిడిపి మిత్రులని, ఎందుకు నిర్మాణం

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య వలేటివారిపాలెం కాకుటూరు, అమ్మపాలెం గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం పొందారు. టిడిపి సంక్షేమం, అభివద్ధి, యవతకు ఉపాధి అవకాశాలు చేకూరాలంటే నియోజకవర్గ టిడిపి, బిజెపి,

ప్రచారం చేస్తున్న ఇంటూరి సౌజన్య

జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నాగేశ్వరరావు, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ▶ 2లో

పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి - నెల్లూరు : ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి పోలింగ్ ఏర్పాట్లపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలక ఘట్టమైన పోలింగ్ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సకాలంలో చేయాల్సి ట్టాల న్నారు. స్వేచ్ఛగా, శాంతి యుతంగా పోలింగ్ జరిగే విధంగా అన్ని ముందస్తు చర్యలు తీసు కోవాల న్నారు. పోలింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ఈనెల 12వ తేదీ ఉదయం 6 ▶ 2లో

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

గ్రంథాలయంలో తనిఖీ ▶ 8లో

అక్రమ నిర్మాణాలు పరిశీలన ▶ 3లో

అవినీతిపరులను తరిమికొట్టండి ▶ 7లో

కరేడులో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి -ఉలవపాడు

మండలంలోని కరేడు పంచాయతీలోని చిన్నపల్లెపాలెం, రామకష్ణాపురం, చైతన్య నగర్‌లో వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రచారంలో భాగంగా అమత విద్యా సంస్థల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ ఆధ్వర్యంలో పల్లెల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని కందు కూరు నియోజకవర్గ అభ్యర్థిగా బుర్ర మధుసూదన్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ కష్ణారావు, ఎంపీటీసీ సుందరమ్మ, అంకయ్య ,నరసింహారెడ్డి, సుబ్బారావు ఉన్నారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

నెల్లూరు ప్రజల అభిమానం మరువలేను..!

- -ఎక్కడకెళ్లినా వాళ్లలో ఒకరిలా స్వాగతిస్తున్నారు
- -రాహూల్ గాంధీ ప్రధాని అవుతారు
- -'ప్రజాశక్తి'తో కొప్పుల రాజు

కె. రాజు

దేశం, రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలతోపాటు పేదలకు పటిష్టమైన చట్టాలు అమలు జరుగుతున్నాయంటే ఆయనే కారణం.. ప్రపంచలో స్థానం పొందిన అక్షరాస్యత ఉద్యమం. పొదుపు ఉద్యమానికి బీజం చేసి మహిళల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారు... నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి అత్యున్నతమైన ఐఎఎస్ చదివారు..ఐఎఎస్ అంటే..అయ్యా ఎస్ కాదంటూ సమాజంలో మార్పు కోసం పనిచేశారు..నెల్లూరు జిల్లాలో ఎందరో కలెక్టర్లు పనిచేసినా ఎస్ ఆర్ శంకరన్..కె. సుజాతారావు..కె.రాజు పేర్లు ఇప్పటికీ గుర్తు న్నాయి.. సమాజంలో మార్పు, పేద ప్రజల జీవితాల్లో వెలుగు చూడా లని భావించే ఆయనే కొప్పుల రాజు.. ఇండియా బ్లాక్ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆయన " ప్రజాశక్తి"కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రశ- మూడు దశాబ్ధాల క్రితం కలెక్టర్ కె. రాజు అంటే గొప్ప పేరు , ఎందరికో ఆదర్శనీయం ఎలా సాధ్యమైంది.?

జ- మాది కృష్ణాజిల్లా మచిలీపట్నం, నిరుపేద దళిత కుటుంబంలో పుట్టాను. ముగ్గురు అక్కలు, నేను చిన్నవాడిని బాగా చదువుకోవాలని తల్లిదండ్రులు, అక్కలు ప్రోత్సహించారు. ▶ 2లో

టిడిపి ఇంటింటి ప్రచారం

మొదటి పేజీ తరువాయి

ఓటర్లను ఆమె అభ్యర్థించారు. పొడపాటి వెంకటేశ్వర్లు, సంగా పాండురంగారావు, గ్రామ నాయకులు సుబ్బారావు, కంచర్ల శాంతారావు, పొడపాటి సుధాకర్, పి రామారావు, మాధవరావు, మాల్యాద్రి, మదన్, పున్నయ్య, పసుపులేటి సుధాకర్, అడ్డాకుల గిరిబాబు, కాకుమాను ధర్మరాజు, పూల వెంకటసుబ్బయ్య, షేక్ రహమతుల్లా, పూల తిరుమల, అడ్డాకుల ఆదినారాయణ, కూచిపూడి కరుణాకర్ ఉన్నారు.

లింగసముద్రంలో..

ప్రజాశక్తి - లింగసముద్రం :టిడిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తిమ్మారెడ్డి పాలెం టిడిపి నాయకులు తిమ్మారెడ్డి పాలెం గ్రామపంచాయతీలోని సింగరపాలెం, ఎస్సీ కాలనీ, బిసి కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను,ఇతర పథకాలను ఇంటింటికి తిరిగి వివరిస్తున్నారు. ఎన్నికల్లో ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. నీలం బ్రహ్మారెడ్డి,పొలిమేర నాగిరెడ్డి,కేశవరెడ్డి మధు, ప్రసాద్,గజ్జి వెంకటేశ్వర్లు,కొండ్రెడ్డి మాల్యాద్రి,రామన మాల్యాద్రి, కేశం రెడ్డి మాల్యాద్రి, మద్దు బాలు,కాకి పరిశుద్ధ రావు,జడ అబ్రహం ఉన్నారు.

పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం : కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

గంటలకు 255 ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 13న రాత్రి తిరుగు ప్రయాణానికి బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంపిక చేసిన రూట్‌మ్యాప్ ప్రకారమే బస్సులను నడిపించాలన్నారు. జిపిఎస్ ఉన్న వాహనాల్లోనే ఈవిఎంలు తరలించాలన్నారు. వాహనాలకు ఇబ్బందులు లేకుండా రిజర్వులో మరికొన్ని వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పోలింగ్ రోజున 85 ఏళ్ల పైబడిన వద్ధులు, దివ్యాంగుల కోసం ఆటోలు ఏర్పాటుచేసి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు. ఈనెల 11న సాయంత్రం 6 గంటల తర్వాత బయటి ప్రాంతాల నుంచి వచ్చినవారు ఎవ్వరూ జిల్లాలో ఉండకూదన్నారు. అన్ని లాడ్జిల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుం దన్నారు. ఎలక్షన్ డేటాను చాలా జాగ్రత్తగా భద్రపరచు కోవాలన్నారు. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫి ఆధారాలను సేకరించి జాగ్రత్త చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కుర్చీలు, టెంట్లు, మంచినీరు సౌకర్యాలు సమకూర్చాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను త్వరగా పంపిణీ చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దష్టిపెట్టాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, నోడల్ అధికారులు బాపిరెడ్డి, సాల్మన్ రాజు, చందర్, పద్మావతి, కన్నమనాయుడు, రాజశేఖర్, సదారావు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై బోధన

ప్రజాశక్తి-కందుకూరు : సమాజంలో ఏ వ్యక్తి అయినా సత్ప్రవర్తన వారి ప్రగతికి బాటలు వేసు కోగలుగుతారని వ్యక్తిత్వ వికా సకులు ధ్యాన బోధకులు రాము తెలిపారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ రెండో సంవత్సరం బి.టెక్ చదువుతున్న విద్యా ర్థులకు మంగళవారం ఆయన వ్యక్తిత్వ వికాసం, ధ్యాన ప్రాధా న్యతలపై బోధన చేశారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య చెప్పారు. విద్యార్థి దశలో మంచి నడత విజ యాలకు మూలంగా ఉంటుందనేది తన స్వానుభవమన్నారు. ఒక అధ్యాపకునిగా వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దానని ఒక్కో తరగతికి 4-5 గురు విద్యార్థులను ముందుగా గుర్తించి వారిని మంచి వైపు మలచడం లక్ష్యంగా చేసుకుంటారన్నారు.

ఉదయగిరికి నేతలు మారారు.. జనం రాతలు మారలే..!

మొదటి పేజీ తరువాయి : సాధించారం. 1978 ఎన్నికల్లో ఉదయగిరిలో బిజెపి అడుగు పెట్టింది. ఎం. వెంకయ్యనాయుడు (జనతా) కాంగ్రెస్ అభ్యర్థి మాదాల జానకీరాంపై సుమారు 10 వేల ఓట్లు మెజార్టీ సాధించారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు జరిగింది. ఆ ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో ఎం. వెంకయ్య నాయుడు (బిజెపి) కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసిన ఎంఆర్‌రెడ్డి పై సుమారు 20వేల భారీ మెజార్టీ సాధించారు. 1985లో మేకపాటి కుటుంబం రాజకీయ ప్రవేశంచేసింది. ఆ ఎన్నికల్లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి (కాంగ్రె) ఇండిపెండెంట్‌గా పోటీచేసిన కంభం విజయరామిరెడ్డిపై గెలిచారు. 1989లో మాదాల జానకీరాం (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి కంభం విజయరామిరెడ్డి పై విజయం సాధించారు. 1994 ఎన్నికల్లో కంభం విజయరామిరెడ్డి (ఇండి) కాంగ్రెస్ అభ్యర్థి మాదాల జనకీరాంపై విజయం సాధించారు. 1999లో జరిగిన ఎన్నికల్లో కంభం విజయరామిరెడ్డి (టిడిపి) కాంగ్రెస్ నుంచి పోటీచేసిన మేకపాటి చంద్రశేఖ ర్‌రెడ్డిపై గెలిచారు. 2004లో కాంగ్రెస్ పార్టీ హవా సాగింది. ఈ ఎన్నికల్లో మేక పాటి చంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి కంభం విజయరామిరెడ్డిపై విజయం సాధించారు. 2009లో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి కంభం విజయరామిరెడ్డిపై గెలిచారు. 2012లో జగన్ మోహన్‌రెడ్డి పక్కన చేరడం, రాజీనామా చేయడంతో ఇక్కడ ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (వైఎస్‌ఆర్‌సి) టిడిపి అభ్యర్థి బొల్లినేని రామారావుపై సుమారు 30 వేల మెజార్టీ సాధించారు. 2014 బొల్లినేని రామారావు (టిడిపి) వైఎస్‌ఆర్‌సిపి అభ్యర్థి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిపై గెలిచారు. 2019 లో జరిగిన ఎన్నికల్లో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (వైఎస్‌ఆర్‌సి) టిడిపి అభ్యర్థి బొల్లినేని రామారావుపై విజయం సాధించారు. నాలుగు సార్లు ఎం ఎల్‌ఎగా గెలిచిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రస్తుతం టిడిపిలో చేరారు. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికల్లో టిడిపి తరపున ఎన్‌ఆర్‌ఐ కాకర్ల సురేష్, వైసిపి తరపున మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపు ఎవరిదో చూడాలి.

నెల్లూరు ప్రజల అభిమానం మరువలేను..!

మొదటి పేజీ తరువాయి :

తొలిప్రయత్నంలోనే 1981లో ఐఎఎస్‌లో మంచి ర్యాంక్ సాధించాను. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన తరువాత 1988లో నెల్లూరు కలెక్టర్‌గా వచ్చాను. నాలుగు సంవత్సరాలు ఇక్కడ పనిచేశాను. పేదల్లో నిరక్షరాస్యత గుర్తించాను. 70 వేల మంది వలంటీర్లతో రాత్రి బడులు నడిపాను. మంచి ఫలితాలొచ్చాయి. చదవడం, రాయడం, సంతకాలు పెట్టడం నేర్చుకున్నారు. పొదుపు ఉద్యమం జిల్లాలో నడిచింది. స్వయం సహాయక బృందాల ద్వార మహిళల్లో ఆర్థిక స్వాలంభన ఏర్పడింది. ఇక్కడ పనిచేసిన సమయంలో గ్రామాల్లో ప్రజల మధ్య తిరిగాను. వారి కష్టాలు, ఇబ్బందులు తెలుసుకున్నాను. ప్రజలతో మంచి అనుబందం ఏర్పంది. నెల్లూరు జిల్లా అక్షరాస్యత ఉద్యమం, పొదుపు ఉద్యమం ప్రపంచ స్థాయికి చేరింది. ఇక్కడ నుంచి కర్నూల్ కలెక్టర్‌గా వెళ్లాను. అక్కడ పొదుపు సంఘాల నిర్వహణ చూసిన అప్పటి ప్రధాన మంత్రి పి.వి నరసింహారావు దీనిని గుర్తించారు. సౌత్ ఏషియా పోవర్టీ ప్రోగామ్ పేరుతో రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. మంచి పలితాలొచ్చాయి. ప్రపంచ బ్యాంక్ దీనిని గుర్తించి మరో ప్రాజెక్టు ఇచ్చింది. ప్రపంచంలోనే పేదరిక నిర్మూలనలకు పొదువు సంఘాలు ప్రాధాన్యతను గుర్తించారు.

ప్రశ్న- దేశంలో అమలు జరుగుతోన్న అనేక చట్టాల రూపకల్పన, అమల్లో మీ పాత్ర ఏమిటి ?

జ– కాంగ్రెస్ ప్రభుత్వంలో పివి నరసింహారావు, మన్మోహన్‌సింగ్ ప్రధానులుగా ఉన్న సమయంలో ఎస్‌సి,ఎస్‌టిలతో పాటు బలహీనవర్గాలకు అనేక చట్టాలు తీసుకొచ్చారు. ఉపాధి హామీ పథకం వచ్చినప్పుడు నేను గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నాను. ఆ చట్టం చదివినప్పుడు నేనే ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కి చెప్పాను. కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా పనిచేసే కూలీలకే నేరుగా నగదు వెళ్లేలా దానిని మార్పు చేశాం. కొన్ని వేల పోస్టల్, బ్యాంక్ అకౌంట్ ప్రారంభించాం. సోషల్ ఆడిట్ ఏర్పాటు చేశాం. మన రాష్ట్రంలో అమలు జరిగిన ఉపాధి హామీ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచింది. అది నా జీవితంలో మరిచిపోలేని గొప్ప అనుభూతి. కాంగ్రెస్ కోర్ కమిటీ, రాహూల్ గాంధీ టీమ్‌లో పని చేయడం జరిగింది. దేశంలో పేదలు, బడుగు, బలహీనవర్గాల కోసం రూపొందించిన అన్నింటిలోనూ నేను చేయగలిగింది చేశాను.

ప్రశ్న- కాంగ్రెస్ పార్టీ తరపున దేశంలో ఎక్కడ నుంచైనా పోటీచేయొచ్చు.. నెల్లూరు నుంచే పోటీచేయడానికి కారణం ?

జ– కాంగ్రెస్ పెద్దలు నన్ను నెల్లూరుకు పోవాలన్నారు. ఇక్కడ ప్రజలతో నాకున్న మంచి సంబంధాలే కారణం కావచ్చు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నా వంతు బాధ్యతగా ఇక్కడకు వచ్చాను. గెలుస్తానా? ఓడుతానా? కాదు. నెల్లూరు నాది. నన్ను అభిమానించే వారు దేశమంతా ఉండొచ్చు. ఇక్కడ ప్రజలతో నాకున్న అనుబంధం మాటల్లో చెప్పలేను. అందుకే నన్ను నెల్లూరు వెళ్లమంటే వెంటనే వచ్చేశాను.

ప్రశ్న- 33 సంవత్సరాల క్రితం మీరు చూసిన నెల్లూరు.. ఇప్పుడు మీరు చూస్తున్న నెల్లూరు ఏమనిపిస్తుంది ?

జ– నెల్లూరు చాల మారిపోయింది. నగర జనభా పెరిగింది. జిల్లా కూడా బాగా విస్తరించింది. ఒక్కటే బాధగా ఉంది. ఎన్నో వనరులున్న నెల్లూరులో పరిశ్రమలు లేవు. నిరుద్యోగ యవతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు. ఉన్న అవకాశాలు ఉపయోగించుకోకుండా పాలకులు చేస్తున్నారు. తప్ప కుండా నెల్లూరు ప్రజలకు నాచేతనైనది చేస్తాను.

ప్రశ్న - ఇన్నే ళ్ల తర్వాత వచ్చిన మిమల్ని ప్రజలు ఎలా ఆదరిస్తున్నారు..గుర్తు పడుతున్నారా ?

జ– నిజమే , నేను 33 సంవత్సరాల క్రితం ఇక్కడ కలెక్టర్‌గా పనిచేశాను. ప్రజలకు నా వంతు సేవచేశాను. ఇప్పుడు యువతకు నేను తెలియకపోవచ్చు. పాత తరం నన్ను చూసిన వారు సొంత మనిషిగా భావిస్తున్నారు. ఎక్కడకెళ్లినా పేదలు హక్కున చేర్చుకుంటున్నారు. మీరు మాకు అది చేశారు. ఇది చేశారంటూ గుర్తు చేస్తున్నారు. జనం కోసం పనిచేస్తే ఎప్పుడైనా గుర్తింపు ఉంటుంది. నెల్లూరు ప్రజలతో నాకున్న అనుబంధాన్ని మాటల్లో చెప్పలేను అంటూ కళ్లు చమర్చారు.

ప్రశ్న - ఓ వైపు అర్థబలం..మరో వైపు అధికార బలం..మీ విజయం సాధ్యమా ?

జ– నేను గెలుస్తానా, ఓడిపోతానా, సమస్య కాదు. ఇప్పుడు రాజకీయాలు డబ్బుతో ముడిపడిపోయాయి. ఎన్నికల్లో కోట్లు కుమ్మరిస్తున్నారు. ఇది మారాలి. అందుకు నా పోటీ నాంది కావాలి. ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తుకు నాలాంటి వ్యక్తులు దారిచూపిన వారవుతారు. . నాదగ్గర డబ్బు లేదు. నెల్లూరు ప్రజలను నమ్ముకొని వచ్చాను. ప్రజా స్వామ్యం, ఓటు బతకాలంటే మంచికి చోటివ్వాలి.. ఓటెయ్యాలి. ఆ రోజులు వస్తాయనే నాకు నమ్మకం ఉంది. ప్రజలు ఎక్కడకెళ్లినా తమ కుటుంబ సభ్యుడిలా చూస్తున్నారు.

ప్రశ్న - సుదీర్ఘ కాలం ఐఎఎస్ అధికారిగా పనిచేశారు. ఇప్పుడు రాజకీయ నేతగా మారారు. మీకు ఏది తృప్తిగా ఉంది . ?

జ– నాకు ఐఎఎస్ అధికారిగానే తృప్తి ఉంది. అది ఉద్యోగం కాదు, బాధ్యత కోట్ల మందిలో కొందరికి మాత్రమే దొరికే అవకాశం. డబ్బున్నవాళ్లు చట్టం, న్యాయం , ఏదైనా కొనుక్కుంటారు. . నిరుపేదలకు, ఆబాగ్యులకు, మాట్లాడే శక్తిలేని వారికి మనం పనిచేయాలి అప్పుడే తృప్తిగా ఉంటుంది. రాజకీయ నాయకుని కన్నా ఓ అధికారిగా ఎక్కువ పనిచేయొచ్చు. నా సర్వీసులో పేదల కోసం పనిచేశాను కాబట్టే ప్రజలు నన్ను గుర్తిస్తున్నారు.

ప్రశ్న - ఇండియా బ్లాక్ తరపున ఇక్కడ నుంచి పోటీ చేస్తున్నారు. మీ మధ్య సమన్వయం ఎలా ఉంది ?

జ– సిపిఎం సిపిఐ, వికెసి, ఆమ్‌ఆద్మీ పార్టీలు బ్లాక్‌గా పోటీ చేస్తున్నారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి పనిచేయాలి. కమ్యూనిస్టులు పేదల కోసం, భూమి కోసం, కార్మికులు, కర్షకుల హక్కుల కోసం పనిచేస్తారు. కాంగ్రెస్ కూడా తమ విధానాలను మార్చుకొని కమ్యూనిస్టులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉంది. నెల్లూరులో కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరిస్తున్నారు. భవిష్యత్తులో ఇది కొనసాగాలి, నెల్లూరును వదలి పెట్టను. ఇది నా ఊరు, నా ప్రజలు, వస్తూనే ఉంటా. నేను చేయగలిగింది. చేస్తాను. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయం. నాశక్తి మేర నెల్లూరు అభివృద్ధికి కృషిచేస్తాను. నన్ను ఆదరిస్తారని భావిస్తున్నా.

ఒక్క ఓటు..పోరాటానికి శక్తినిస్తుంది..!

మొదటి పేజీ తరువాయి : పూర్తి చేయలేకపోయారో చెప్పాలన్నారు. అక్కడ రాజధాని నిర్మాణం జరిగుంటే జగన్ మూడు రాజధానులు అంశం తీసుకొచ్చేవారే కాదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ద్రోహంతోపాటు, చంద్రబాబు మోసంతో అమరావతి నిర్మాణం చేసుకోలేకపోయిందన్నారు. రాజధాని అంశం ఆట వస్తువులా ఆ పార్టీకి మారిపోయిందన్నారు. ఎపి నుంచి బిజెపికి ఒక్క సీటు ఇవ్వడం లేదని అందుకే ఇక్కడ ప్రజలంటే మోడీకి కక్ష అన్నారు. బిజెపి ప్రభుత్వం రైతులకు ద్రోహం చేసిందని, ఏడాది పాటు గిట్టుబాటు ధర కోసం రైతులు ఆందోళన చేశారని, 22 పంటలకు గిట్టుబాటు ధర కావాలని చట్టం తీసుకురావాలని రైతులు కోరితే బిజెపి మోసం చేసిందన్నారు. రైతులు ఆ మూడు పార్టీలను బంగాళాఖాతంలో వేయాలన్నారు. విద్యుత్ బిల్లు పెట్టడానికి సిద్ధమైందని, పంపిణీ వ్యవస్థలను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ముందుకుపోతుందన్నారు. ఎన్‌ఆర్‌సి చట్టాన్ని మోడీ తెచ్చారని, దీనికి పార్లమెంట్‌లో టిడిపి, వైసిపి ఓటేసిందని, ఇప్పుడు మేం అమలు జరపలేమని చెబుతున్నారు. . దీనిని అమలు చేస్తారా అని ప్రశ్నించారు. ఆ చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకించింది ఇండియా బ్లాక్ పార్టీలని, రేపు అధికారంలోకి వస్తే పూర్తిగా రద్దు చేస్తామని చెప్పాయన్నారు. చంద్రబాబు కూటమిలో ,చేరి చంకనెక్కారని, జగన్ పంచ ఉన్నారన్నారు. దేశంలో అతిపెద్ద అవినీతి పార్టీ బిజెపినే అని , ఇటీవల ఎలక్ట్రోల్ బాండ్లు స్వీకరించారని, పెద్ద పెద్ద వ్యక్తుల నుంచి 18వేల కోట్ల బాండ్లు తీసుకున్నారని, అందులో బిజెపికే 8600 కోట్లు వెళ్లిందన్నారు. ఇవ్వని వారిని బెదిరించారని, దేశంలో ఒక్క రూపాయి బాండ్లు తీసుకొని పార్టీ ఒక్క సిపిఎం అని అన్నారు. సుప్రీంకోర్టుకు వెళ్లింది తమ పార్టీనే అన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు సిపిఎంకు మాత్రమే ఉందన్నారు. టిడిపి పాలనలోనూ, వైసిపి పాలనలోనూ నిర్బంధాలు, అరెస్టులు, కేసులు ఎదుర్కొంది సిపిఎం అన్నారు. పదేళ్లు మీరు ట్రైలర్ చూశారని, సినిమా చూపిస్తామని మోడీ పదే పదే చెబుతున్నారని, ముందు మరింత ప్రమాదం పొంచి ఉందన్నారు. 250 ప్రభుత్వ రంగ సంస్థలున్నాయని, వాటిని అమ్మిసొమ్ముచేసుకోడానికి మోడీ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నెల్లూరు పార్లమెంట్ నుంచి పోటీచేస్తున్న కె.రాజు ఇక్కడే పనిచేశారని ప్రజా కలెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారన్నారు. సిపిఎం నుంచి పోటీ చేస్తున్న మూలం రమేష్ ప్రజల కోసం జైలు జీవితం గడిపారని, అలాంటి వ్యక్తులను చట్టసభలకు పంపాలన్నారు. గెలుస్తారా ఓటు వేద్దామా అనుకోవద్దని, మీరే వేసే ప్రతి ఓటూ పోరాటం చేయడానికి శక్తినిస్తుందన్నారు. కమ్యూనిస్టులు శాసన సభలో ఉంటేనే ప్రజాసమస్యలు చర్చకు వస్తాయన్నారు. ఈ బహిరంగ సభకు సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు కె.అజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కె. రాజు, సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు డి.రమాదేవి, డిసిసి అధ్యక్షులు చేపూరు దేవకుమార్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం. మోహన్‌రావు,, గొగుల శ్రీనివాసులు, మూలె వెంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు డి. అన్నపూర్ణమ్మ, మస్తాన్‌బీ, కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

ప్రజాశక్తి-కావలి

మానవత్వం సజీవంగా ఉంచాలి అనేది ఈ సంవత్సరం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ నినాదమని రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. స్థానిక రెడ్ క్రాస్ భవనంలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెడ్ క్రాస్ సభ్యులు, సిబ్బంది రెడ్ క్రాస్ ఉద్యమ స్థాపకులు సర్ హెన్రి డునాంట్ చిత్రపటానికి పూలమాలవేసినివాళు లర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ, నిస్సహాయ స్థితిలో ఉన్న సాటి మనిషిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అదే మానవత్వాన్ని సజీవంగా ఉంచడం అన్నారు. రెడ్ క్రాస్ ప్రపంచవ్యాప్తంగా రక్తకేంద్రాలు, ఆసుపత్రులు, విపత్తు

మజ్జిగను పంపిణీ చేస్తున్న దృశ్యం

సంసిద్ధతా బృందాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యార్థి దశలోనే ఆరోగ్యం, సేవ, అంతర్జాతీయ స్నేహం వంటి మానవతా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడానికి జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ విభాగాలను విద్యాసంస్థలలో ఏర్పాటు చేస్తోందని వివరించారు.

అక్రమ నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం పుల్లారెడ్డినగర్ పాపిరెడ్డికుంట చెరువు పడమర వైపున ఆక్రమణదారులు అక్రమ నిర్మాణాలను ఆపకుంటే కేసులు నమోదు చేస్తామని జల వనరుల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ముజాహిద్ ఖాన్ ఆక్రమణదారులను హెచ్చరించారు. ఈనెల 5వ తేదీన ప్రజాశక్తి జిల్లా టాబ్లాయిడ్ లో "దర్జాగా.. కబ్జా" అనే వార్తకు జలవనరుల శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల విధులలో హడావుడిగా ఉన్న అధికారులు బుధవారం పాపిరెడ్డికుంట చెరువు భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న ప్రదేశాన్ని ఏఈ కిరణ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గతంలో అధికారులు చూసిన దానికంటే నిర్మాణాలు మరికొంత పురోగతిలో ఉన్నట్లుగా డిఇ గుర్తించారు. ఈ సందర్భంగా డిఇఇ ఖాన్ చెరువులో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో సదరు ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయాలని జలవనరుల శాఖ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారు.. పిఎం ఖాన్, డిఇఇ జలవనరుల శాఖ, కావలి. పుల్లారెడ్డి నగర్ పాపిరెడ్డి కుంట చెరువు ఆక్రమణలపై కలెక్టర్ హరి నారాయణ్ చాలా సీరిఎస్ గా ఉన్నారని తెలిపారు. ఇదే విషయమై ఆక్రమణదారులకు బుధవారం హెచ్చరికలు చేశామన్నారు.

బొమ్మిరెడ్డి బ్రదర్స్ ప్రచారం

ప్రజాశక్తి-మనుబోలు

:మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకాణి గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని అదేవిధంగా ఎంపి అభ్యర్థి గురు మూర్తిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో ఏలూరు భాస్కర్ రెడ్డి, గిరి రెడ్డి, పరిమళ శివరామకృష్ణ, కనిమేల మల్లికార్జున, మజుందర్, యూత్, తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి సింధురెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని అనికేపల్లి గ్రామంలో డాక్టర్ సోమిరెడ్డి సింధు రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్వేపల్లి ప్రజలే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి బలం అని అన్నారు .ఎన్నికల్లో గెలిచిన ఓడిన ప్రజల్లోనే ఉంటారన్నారు.

మే 13న జరిగే ఎన్నికల్లో సోమిరెడ్డి గెలుపు తథ్యమన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఆశీర్వదించి, ఉమ్మడి రాష్ట్రానికి మంత్రిని చేసిన సర్వేపల్లి ప్రజల రుణం తీర్చుకోవడం లక్ష్యంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.

FORMAT C-1

(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **Kakani Govardhan Reddy,** House No.1-23, Thoderu Village,Thoderu Gram Panchayat, Podalakur Mandal, SPSR Nellore Distict.

Name of the Political Party : **YSR CONGRESS PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of the Election : **Election to Andhra Pradesh Legislative Assembley -2024**

Name of the Constituency : **119-SURVEPALLI**

I, **Kakani Govardhan Reddy,** a candidate for the above mention election, declare for public information the following details above my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case No. and Status of case	Section(s) of Acts Concerned and brief description of offence (s)
1	Hon'ble Judge, Special Court, Vijayawada	CC No 24 of 2020 No FIR was filed as it is a private case	Sec. 500 of IPC Description: Defamation Case (Private Case)
2	Hon'ble Judge, Special Court, Vijayawada	CC No.3361/19	Sec 120B, 468,469, 471 and 506 of The IPC1860 Sec 65 and 71 of The I.T.Act Description: Fake Documents
3	Hon'ble Judge, Special Court, Vijayawada	CC No.69 of 2018 Charge Sheet Filed	Sec 143,188,341 and 149 of The IPC 1860 Description: Unlawful Assembly
4.	Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore	C.C.No.59 of 2017 Charge Sheet Filed	Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The IPC 1860 Description: Spurious Liquor
5	Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore	C.C.No.58 of 2017 Charge Sheet Filed	Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The Indian Penal Code 1860 Description: Spurious Liquor
6	Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore.	C.C.No.57 of 2017 Charge Sheet Filed	Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The IPC 1860 Description: Spurious Liquor
7	Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore.	C.C.No.56 of 2017 Charge Sheet Filed	Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The IPC 1860 Description: Spurious Liquor

(B) Details about case of conviction for criminal offences.

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
	-NA-	-NA-	-NA-

Sd./- **Kakani Govardhan Reddy**
MLA CONTESTING CANDIDATE
119 - SURVEPALLI AC (AP)

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 209 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Vallapu Padmavathy** and 7 Others ... Opponents.

Notice

To,
Opp-6. **Konduru Gurava Raju,** S/o **Krishnama Raju,** Occ: Head Constable AR -1979, A R Platoon 12, SPSR Nellore District-524001., Resident at D.No.25-10-513, Kesavulu Nagar, 1st Street, Vedayapalem-524004, SPSR Nellore District.
Opp-7. **Yamala Venkateswarlu,** S/o **Venkata Swamy,** Occ: Secondary Grade Teacher, M.P.P. School, Akkacheruvupadu-524004, Nellore Mandal, SPSR Nellore District., Resident at D.No. 2-334, Rama Kotaiah Nagar, Kothuru - 524004, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే04-06-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 45 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at D.No.10-306, Opp.Guthikonda Junior College, Buchireddypalem Village & Mandal, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Bringi Murali** and 5 Others ... Opponents.

Notice

To,
Opp-2. **Bringi Venkata Subbaiah,** S/o **Venkaiah,** Occ: Police Constable, Marripadu Police Station, Marripadu Village-524312, SPSR Nellore District, resident at Utukuru, Alaganipadu-524218, SPSR Nellore District.
Opp-6. **Shaik khadar Basha,** S/o **Kaleesha,** Occ: Police Constable, Atmakur Police Station-524322, SPSR Nellore District, resident at D.No.32-1137, New Colony, Baba nagar Pakka Street, Zakeer Hussin Nagar-524002, Stonehousepet, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే04-06-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 33 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Koppolu Amarnath Reddy** and 7 Others ... Opponents.

Notice

To,
Opp-3. **Sanampudi Mallikarjuna,** S/o **Narasaiah,** Occ: Secondary Grade Teacher, M.P.P. School, Rangammapadu, A.S.Pet., R/o. L.R. Palli, Near P.W.D. Bunglaw, Atmakur-524322, SPSR Nellore District.
Opp-4. **Nadella Sreenivasa Rao,** S/o **Koteswara Rao,** Occ: Secondary Grade Teacher, M.P.P.School, Madarabad, A.S.Peta., R/o Narayana Rao Pet, Atmakur-524322, SPSR Nellore District.
Opp-8. **Panchakatla Malyadri,** S/o **Seshaiah,** Occ: Secondary Grade Teacher, Kavaliyadavalli, R/o Chennuru, Raga Samudram-524240, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే04-06-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 58 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Bobbili Surekha** and 5 Others ... Opponents.

Notice

To,
Opp-6. **Jaladi Prasad Babu,** S/o **Venkataiah,** Occ: Jr.Asst, ERO/R/Nellore, APSPDCL, Nellore Rural Division-524001, SPSR Nellore District., resident at Harijanawada, South Rajupalem, Chinthareddypalem-524003, Post Nellore Rural, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే04-06-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
గురువారం 9 మే 2024

టిడిపిలో చేరికలు



ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని సర్వాయపాలెం గ్రామానికి చెందిన వైసిపి ముఖ్య నాయకులు బుధవారం సర్వాయపాలెం గ్రామంలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సమక్షంలో టిడిపిలో చేరారు. సర్వాయపాలెంకు చెందిన బ్రహ్మయ్య, పెద్ద బ్రహ్మయ్య, ఉప్పాల చిరంజీవి, తదితరులు పార్టీలో చేరారు. వీరికి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రూరల్ మండలం వైసిపిలో జరుగుతున్న భారీ కుదుపులతో టిడిపి మెజారిటీ సాధించడం ఖాయమని తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు. కావ్య క్రిష్ణారెడ్డి ఒక వైపు ప్రచారం చేస్తూ, మరో వైపు పార్టీలో కొత్త వారిని ఆహ్వానిస్తూ టిడిపిని బలోపేతం చేస్తూ తెలుగు తమ్ముళ్లలో జోష్ నింపుతున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉపల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట్రావు, సర్వాయపాలెం మాజీ సర్పంచ్ గుడిపల్లి నారయ్య, మాజీ ఎంపిటిసి మోర్ల చెంచయ్య, నాయకులున్నారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

మూలాపేటలో...

43వ డివిజన్‌లో...

నగరం లోని మూలా పేటలో కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, విసికె పార్టీలు బలపరిచిన నగర నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌ను, ఎంపి అభ్యర్థి కె.రాజులను గెలిపించాలని కోరుతూ బుధవారం 40వ డివిజన్‌లోని (మూలాపేట) వరకు భువనేశ్వరి అగ్రహారం. మల్లికార్జునపురం వీధి. కోనేటి మిట్ట. ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కొండ ప్రసాద్, ఎన్ మాలకొండయ్య, నిప్పో బాషా, యు.గోపాల్, ఎస్.కె ఖాదర్ బాషా, కొండారెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లికార్జున్, నారాయణరెడ్డి, సి హెచ్ శ్రీనివాసులు, కార్మికులు, తదితరులున్నారు.

13,14 డివిజన్లో కార్యకర్తలు ఆరు దళాలుగా ఏర్పడి రెండవ విడత ప్రచారం నిర్వహించారు. 10వ డివిజన్లో ఆ ప్రాంత సిపిఎం శాఖా సభ్యులు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేయాలని ప్రచారం చేశారు. 48, 49వ డివిజన్ల పరిధిలోని గుండాల సుబ్బారెడ్డి తోట, నారాయణరావు పేట, పొర్లుకట్ట జయలలిత నగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు .సిపిఐ(ఎం) 47, 48, 43, 40వ డివిజన్లలో సిటీ నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థి మూలం రమేష్ సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై, పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజుకి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : ఇండియా బ్లాక్ తరఫున నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల రాజును గెలిపించాలని బుధవారం మండల కేంద్రంలో ముస్లిం ఏరియా ఎస్‌టి కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వల్ల దేశ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మోడీ కేవలం దేశ ప్రజలను మతల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతిస్తున్నారని విమర్శించారు. ఈ పది సంవత్సరాల కాలంలో దేశాభివృద్ధికి సంబంధించిన ఒక్క కార్యక్రమం చేయలేదన్నారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మోడీకి భయపడి లొంగిపోయారని తెలిపారు. రాష్ట్రంలో గెలిచే వైసిపి టిడిపి ఎంపిలు బిజెపికి మద్దతు ఇస్తున్నారన్నారు. కావున ప్రజలు వారి మోసాలను గమనించి ఎంపి ఓటు ఇండియా కూటమి తరఫున సిపిఎం మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కొప్పుల రాజును గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మస్తాన్, సుల్తాన్, సిపిఎం సభ్యులు సంధాని, నాగులూరు వెంకటేష్, మస్తాన్ పాల్గొన్నారు.

అనంతసాగరంలో...

255 బస్సులు సిద్ధం

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న పోలింగ్ విధులు కేటాయించబడిన పోలింగ్ అధికారులు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు 255 ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ తెలిపారు. జిల్లాలోని వివిధ బస్టాండ్ నుంచి సంబంధిత అసెంబ్లీ నియోజ కవర్గాలకు ఎన్నికల విధులు నిర్వహించేందుకు వెళ్తున్న పోలింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులు లేకుండా సులభంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అన్ని మార్గాల్లో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 12వ తేదీ ఉదయం 6 గంటలకు సంబంధిత బస్టాండు నుండి బస్సులు బయలుదేరుతాయని, అదేవిధంగా 13వ తేదీ రాత్రి 10.30, 11.30, 12.30 గంటలకు తిరుగు ప్రయాణమవుతాయని చెప్పారు.

బస్సులు బయలుదేరు వివరాలు

నెల్లూరు మెయిన్ బస్టాండు నుండి కందుకూరుకు 19 బస్సులు, కావలికి 23 బస్సులు, ఆత్మకూరుకు 18 బస్సులు, ఉదయగిరికి 27 బస్సులు, సర్వేపల్లికి 16 బస్సులు బయలుదేరుతాయి.

కావలి మెయిన్ బస్‌స్టేషన్ నుంచి కందుకూరుకు 4 బస్సులు, ఆత్మకూరుకు 8 బస్సులు, కోవూరుకు 5 బస్సులు, నెల్లూరుకు 9 బస్సులు, సర్వేపల్లికి 5 బస్సులు, ఉదయగిరికి 5 బస్సులు బయలుదేరుతాయి.

కందుకూరు మెయిన్ బస్టాండు నుండి కావలికి 5 బస్సులు, ఆత్మకూరుకు 4 బస్సులు, కోవూరుకు 5 బస్సులు, నెల్లూరుకు 5, సర్వేపల్లికి 5, ఉదయగిరికి 5 బస్సులు బయలుదేరుతాయి.

ఆత్మకూరు మెయిన్ బస్టాండు నుంచి కావలికి 6 బస్సులు, కందుకూరుకు 8 బస్సులు, కోవూరుకు 6, నెల్లూరు 12, సర్వేపల్లికి 6, ఉదయగిరికి 6 బస్సులు బయలుదేరుతాయి.

ఉదయగిరి మెయిన్ బస్టాండు నుంచి కావలికి 8 బస్సులు, కందుకూరుకు 6 బస్సులు, కోవూరుకు 6, నెల్లూరుకు 11, సర్వేపల్లికి 5, ఆత్మకూరుకు 7 బస్సులు బయలుదేరుతాయి.

ఎన్నికల విధులు కేటాయించబడిన పోలింగ్ అధికారులు, సిబ్బంది అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

పలుచోట్ల వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-జలదంకి

ఉదయగిరి కోటపై వైసిపి జెండా ఎగురవేసి జగనన్నకు కానుకగా ఇస్తామని ఉదయగిరి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, వైసిపి కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డితో కలిసి బుధవారం మండలంలోని అన్నవరం, గోపన్నపాలెం సోమవరప్పాడు, కొత్తపాలెం, బ్రాహ్మణక్రాక పంచాయతీల్లో మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా అన్నవరం గ్రామానికి చేరుకొని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైసిపి కన్వీనర్ వాళ్ళవల్లి మాలకొండ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోపన్నపాలెం సర్పంచ్ గండు వెంకారెడ్డి, గండు కృష్ణారెడ్డిలు మేకపాటికి గజమాలతో ఘనస్వాగతం పలికి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో కనీవిని ఎరుగని స్థాయిలో అభివృద్ధి, సంక్షేమం అందించిన ముఖ్యమంత్రి జగన్ తిరిగి అధికారం సాధించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. దానికి ప్రజల నుంచి లభిస్తున్న అపూర్వ ఆదరణే నిదర్శమన్నారు. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే ప్రతి గడపలోనూ ప్రజలు సిఎం వైఎస్ జగన్ తమను ఎన్నో రకాలుగా ఆదుకున్నారని తెలుపుతున్నారని వెల్లడించారు. ఎన్నికలలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా పోటీలో ఉన్న తనకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కోర్సిపాటి సుధాకర్ రెడ్డి, ఈతముక్కల మురళి రెడ్డి, రమణారెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, రావి ప్రసాద్ నాయుడు, చేవూరు శ్రీనివాసులు రెడ్డి, శ్రీరాములు, జిల్లా ఎస్‌సి సెల్ జనరల్ సెక్రెటరీ దామెర్ల దేవదాసు, అన్నవరం సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ, గుమ్మడి రమేష్, గోచిపాతల వెంకటకృష్ణయ్య, వెంకటేశ్వర్లు, సురే శేషారెడ్డి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, ఒంటేరు రామచంద్రా రెడ్డి, బోడిమల్ల కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి. అల్లూరు రాజు పేర్కొన్నారు. ఆయన బుధవారం సీతారామపురంలోని నూతివారి కొట్టాలు, ఏనుగుల వారి పట్టాలు నారాయణమ్మపేట గ్రామాల్లో నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి వేణుబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిల విజయానికి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం ద్వారా ప్రతి పేదవాడు వైసిపిపై అత్యంత అభిమానం చూపుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో పులివెందుల తర్వాత ఉదయగిరి నియోజకవర్గం వైసిపికి అత్యధిక మెజారిటీ వచ్చిన నియోజకవర్గంగా నిలుస్తుదని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు కటారి శ్రీనివాసులు, ఏనుగుల రూపేష్, ఆది నారాయణరావు, మూడవంచు శ్రీనివాసులు, పశుపుల తిరపతయ్య, కొండమూరి రవీంద్ర, సిద్ధయ్య, ఆకుల శ్రీనివాసులు, శ్రీహరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కదిరినేనిపల్లి గ్రామంలో బుధవారం వైసిపి కోఆప్షన్ సభ్యులు హసన్ సాహెబ్, నాయకులు ఒంగోలు బాలకృష్ణరెడ్డి, బద్దెల సుధాకర్ నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి, కటారి వెంకటేశ్వర్లు, కాటుబోయిన వెంగయ్య, రమణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, తిరుపాల్ రెడ్డి, ఇండ్ల బాల వెంగయ్య, ఇండేలా వెంకటరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు గ్రామంలోని ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూనే మరోపక్క వారికి అందుతున్న మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. 13న జరిగే ఎన్నికల్లో నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిలకు ఓట్లు వెయ్యాలని కోరారు. కార్యక్రమంలో 5వ వెంగళరెడ్డి, ఇండేలా వెంకటరాములు, బోగాల చిన్న ప్రసాద్, షఫీ, అమీర్, ఖాసీం, వినయ్, ముజీబ్, హరిబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేశారని, మళ్లీ సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ వైసిపికి ఓటు వేయాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మేనత్తలు సునందమ్మ, రాధిక, సోదరీమణులు కృష్ణవేణి, శ్రీదేవి, ప్రణతిలు అన్నారు. బుధవారం మండలంలోని వేములవాడ గ్రామంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, విజయ్‌సాయి రెడ్డికి మద్దతుగా ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి కుటుంబ సభ్యులు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ప్రసన్నలక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు కంభంపాటి ప్రమీల, సర్పంచ్ జగన్నాథం లక్ష్మమ్మ, స్థానిక వైసిపి నాయకులైన బలరాం రెడ్డి, ప్రసాద్ రెడ్డి, విజయ్ నరసింహారెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలోనే అన్నివర్గాలకు సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆత్మకూరు జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య అన్నారు. బుధవారం మండలంలోని గొల్లపల్లి, బోయల చిరువెల్ల, కరటంపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి, వివరించారు. 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి వేణుబాక విజయసాయిరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఆయనవెంట సర్పంచి బోలిగెర్ల వెంకటేశ్వర్లు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని మంచాలపల్లి గ్రామానికి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన సందర్భంగా బుధవారం మండల వైసిపి కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మహిళలు హారతుల ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో తాను గెలిస్తే మంచాల పల్లి అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దుద్దుకూరు లక్ష్మీదేవి, మండల సచివాలయ కోఆర్డినేటర్ అక్కులరెడ్డి అంకిరెడ్డి, నాయకులు సద్ద రవీంద్రారెడ్డి, రాపూరు సుందర రామిరెడ్డి, బట్రెడ్డి జనార్ధన్ రెడ్డి, మండల కార్యాలయ ఇన్‌ఛార్జి నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని షబ్బీర్ కాలనీ, దేవలాల గడ్డ, తుఫాన్ నగర్‌లలో బుధవారం వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను ఓటు వేయాలని కోరారు. ఈవిఎం నమూనాను ఓటర్లకు చూపిస్తూ ఓటు ఎలా వినియోగించుకోవాలని దానిపై అవగాహన కల్పించారు. జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, వక్ఫబోర్డు డైరెక్టర్ గడాల్సి ఎస్థాని, వార్డ్ మెంబర్ ఉప్పుటూరు శీను, ఎంఆర్‌పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, పెంచలయ్య పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-సంగం మండలం దువ్వూరు గ్రామంలో టిడిపి నాయకులు ఆనం రంగమయూర్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్‌డిఎ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. టిడిపి ప్రవేశపెట్టబోయే సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీని గెలిపించుకోవడం సమాజంలో ఎంతో అవసరం అని ప్రజలు చెబుతున్నారన్నారు. గ్రామాల్లోని ఎస్‌సి కాలనీలలో వైసిపి ప్రభుత్వం కనీసం మౌలిక వసతులు కూడా కల్పించలేదని విమర్శించారు. ఆనం రామనారాయణ రెడ్డి గతంలో మంత్రిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కనపడుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మారెళ్ళ శ్రీనివాసులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మంజుల నాయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్ గౌడ్, హజరత్ రెడ్డి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని 9 గ్రామాలలో ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి శాసనసభ అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంకు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. శంకర్ నగరం గ్రామంలో ఓ నాయకుడు గిరిజనులను వేధిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. గిరిజనుల జోలికి వెళ్తే మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం 10 సంవత్సరాలు అన్నదమ్ములు అభివృద్ధి చేసిందేమీ లేదని అన్నారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్ మెటుకూరు ధనుంజయ రెడ్డి, జనసేన ఆత్మకూరు ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత, నాయకులు రాపూరు జనార్ధన్ రెడ్డి, పాతపాటి మధుసూదన్ రెడ్డి, చల్లా నర్సారెడ్డి, మన్యం రవికుమార్ రెడ్డి, రాజయ్య నాయుడు, యోగు పెంచలయ్య, ముక్కు పుల్లయ్య, గువ్వల పెంచలయ్య, పోకల శ్రీనివాసులు రెడ్డి, కె.నరసింహులు, రాపూరు సుజాతమ్మ, మెటుకూరు మనోజ్ రెడ్డి, తిరుపతి నాయుడు, బిజెపి మండల అధ్యక్షులు వల్లూరు రాజేష్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు ఉదయగిరి రవి, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచునూరులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు నిర్వహించారు. ఆయన పంచాయతీలో 13,14 బూతులలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలను, బ్యాలెట్ నమూనాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో మాజీఎంపిపి కటారి రమణయ్య, మండల బిసిసెల్ అధ్యక్షులు ఎలగాల వెంకటేశ్వర్లు యాదవ్ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కార్యాల శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ చీలపోగు చామంచయ్య, దువ్వూరు రవి, ముద్దులూరు రమణయ్య, ముద్దులూరి నాగరాజు, ఎల్లమరాజు మల్లికార్జున, రాజు, కోట ఓబుల్‌రెడ్డి, కోట విజయ్ భాస్కర్ రెడ్డి, ఈదల చిన్న కొండయ్య, బోటిక పుల్లయ్య, జనసేన నాయకులు వనం పవన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నం పంచాయితీలోని కాలవమూల కండ్రిగ, వెంకటేశ్వరపురం, ఎద్దలరేవు సంగం కాలనీల్లో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్స్ నమూనాతో గిరిజనులకు అవగాహన కల్పించారు. తమ రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు. అనంతరం టిడిపి నాయకులు బొద్దుకూరు సుధీర్ మాట్లాడుతూ వరదల సమయంలో గిరిజనుల అన్నివిధాల టిడిపి నాయకులు ఆదుకున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా గిరిజనుల బాధలను చూసి ఎన్‌టిఆర్ ట్రస్టు ద్వారా సాయం చేశారన్నారు. వైసిపి పాలనలో గిరిజనులు పటించుకున్న దాఖలాలు లేవన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అనంతరం నేరుగా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పక్క గృహాలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో కొండూరు వెంకటరమణారెడ్డి, గుండాల కృష్ణారెడ్డి, మారుబోయిన జనార్ధన్ గౌడ్, రమేష్ రెడ్డి, ముష్టిగుంట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, ఆత్మకూరు టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 5వ వార్డులో ఆనం రామనారాయణ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గతంలో ఆనం చేసిన అభివృద్ధిని ప్రతిఒక్కరూ గమనించి ఆయనను గెలిపించాలని కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపి కాకముందు ప్రజా శ్రేయస్సు కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారని, వీరిద్దరిని గెలిపిస్తే ఆత్మకూరును మరింతగా అభివృద్ధి చేస్తారని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఆలోచించి వారిద్దరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, దాసరి మధుసూదనరావు, బిఎల్ఎలు, వెంకటసుబ్బయ్య, మునగాల వెంకటేశ్వర్లు, బిసి నాయకులు దాసరి బాలకృష్ణ, జయరామయ్య ధనుంజయ, రమణయ్య తదితరులున్నారు.

పసుపులేటి కుమార్తె ప్రచారం

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి నియోజక వర్గ స్వతంత్ర ఎంఎల్ఎ అభ్యర్థి పసుపులేటి సుధాకర్ కుమార్తె త్రిపుర రాణి విశ్వనాథరావు పేట పంచాయతీలో బుధ వారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో కరోనా సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలను కావలి నియోజకవర్గంలో చేశారని తెలిపారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి కావలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసేందుకు పసుపులేటి సుధాకర్‌కు ఒక అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, విజయ్, భాషా, నాగరాజు, గోపి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ బిజెపిని ఓడించండి

- కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యుల పిలుపు

ప్రజాశక్తి-కావలి

కామాంధులకు కొమ్ముగాస్తున్న కమలదళం, మతతత్వ బిజెపిని ఓడించాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు ఓటర్లకు పిలుపునిచ్చారు. 2014లో హిందూత్వ- కాషాయదళం తొలిసారిగా కేంద్రప్రభుత్వ పీఠం ఎక్కినప్పటి నుండి ఓ వైపు ముస్లిములను అణచివేసే చర్యలకు పాల్పడుతూ మరోవైపు మహిళలను అత్యంత తీవ్రంగా అత్యాచారాలు హత్యలు చేసిన తమ పార్టీ మృగాళ్లకు రక్షణ కల్పిస్తూ ఉందన్నారు. 2015 లో బేటీ బచావ్ - బేటీపడావో కార్యక్రమాన్ని ప్రారంభించి నారీశక్తి ప్రస్తావన చేసిన మోడీ, తన కాషాయదళంలోని మృగాళ్ల సిట్టింగ్ ఎంపిలు, ఎంఎల్ఎలను వెనకేసుకొస్తూ మహిళలకు ప్రాణరక్షణ లేకుండా చేస్తూనే నేడు మహిళా ఓట్ల బ్యాంకులను కొల్లగొట్టే కుట్రలు పన్నుతుందన్నారు. బిజెపిని, దాంతో జతకట్టిన కూటమిని నేలమట్టం చేసేలా తమ పవిత్రమైన - రాజ్యాంగం ప్రసాదించిన శక్తివంతమైన ఆయుధమైన ఓటును వినియోగించమని మహిళలకు , మేధావి - మధ్యతరగతి వర్గానికి, నవతరం యువ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..

ప్రజాశక్తి-అనంతసాగరం

13వ తేదీ జరిగే ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆదరిస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తానని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సోమశిల, కమ్మవారిపల్లి, పడమటి ఖమ్మంపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ప్రజలు గుర్తించుకొని ఓటు వేయాలని ఆయన కోరారు. కమ్మవారిపల్లి గ్రామంలో ఎద్దుల శ్రీనివాసరెడ్డి, పడమటి ఖంభంపాడు గ్రామంలో నాగులకుంట పెంచలరెడ్డి ఘన స్వాగతం పలికారు. విక్రమ్‌రెడ్డికి అడుగడుగునా మహిళలు, యువకులు, అవ్వాతాతలు ఘనస్వాగతం పలికారు. ప్రతిఒక్కరిని విక్రమ్‌రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో సోమశిల సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య, ఉప సర్పంచ్ షేక్ మహబూబ్ బాషా, వైసిపి నాయకులు బట్రెడ్డి పోలిరెడ్డి, గుండిబోయిన ఈశ్వరయ్య, గుండు బోయిన వెంకటరమణ, ముక్కు మస్తాన్ గౌడ్, ముక్కు సుబ్బరాయుడు, కోడి నాగ శేషు, జిలాని, కాలేశా, పెంచల్ రెడ్డి, రామిరెడ్డి, పెరుమాళ్ళ పెంచలయ్య, తమ్మిశెట్టి వెంకటయ్య, సానంబోయిన వెంకటరమణ, సూరిబాబు, ఖమ్మంపాడు గ్రామ నాయకులు వద్దిబోయిన వెంకటేశ్వర్ రెడ్డి, కొండారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి

అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా.. : కాకర్ల

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని సంజీవరాజుపల్లి, చెరువుపల్లి ఎస్‌సి కాలనీ, జిచెర్లోపల్లి, వడ్డేపాలెం, బండగానిపల్లి, జి అయ్యవారిపల్లి కొత్తపల్లి, లింగంమనేనిపల్లి, పుల్లాయపల్లి ఎస్‌సి కాలనీ, బోడబండ, శకునాలపల్లి, కృష్ణంపల్లి, ఆర్లపడియ, కోటాయపల్లి, సత్వారిపల్లి గ్రామాలలో బుధవారం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని ప్రార్థించారు. 50 గడపలు ఉన్న ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. తెలుగుదేశం అధికారంలోనికి రాగానే మూల పల్లెల నుండి ఉదయగిరికి వెళ్లే రహదారిని ఫారెస్ట్ అనుమతి తీసుకుని రోడ్డు వేయిస్తానని తెలిపారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో కేంద్రంతో మాట్లాడి ఫారెస్ట్ అనుమతి తీసుకొస్తానని తెలిపారు. సిసి రోడ్లు, డ్రెయినేజీ, మౌలిక వసతులకు కృషి చేస్తానని తెలిపారు. మూల పల్లెలను మేలు పల్లెలు చేస్తానని తెలిపారు. ప్రతి మండలంలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ తర్వాత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తానని తెలిపారు. పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. మారుమూల ప్రాంతమైన మూల పల్లెలపై ప్రత్యేక దృష్టి సాధిస్తానన్నారు. ప్రజల అభిమానాన్ని ఎన్నటికీ మరువనని ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కరిస్తానన్నారు. రాజగోపాల్ రెడ్డికి కొండకింద పల్లెలు జాగీరా కాదని, తెలుగుదేశం అడ్డా కాబోతుందని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో గుర్తు సైకిల్‌పై బటన్ నొక్కి అత్యధిక మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. శకునాలపల్లి పంచాయతీలో పాలగిరీ మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు బ్యాండ్ బాణాసంచాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, మాజీ కన్వీనర్ల నర్సింహులు, గానుగపెంట ఓబుల్ రెడ్డి, మట్ల రామయ్య, లక్ష్మయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గూడూరు వెంకటేశ్వరరావు, అనంతశెట్టి ఏడుకొండలు, సర్పంచ్ బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కప్పల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ పాపిశెట్టి సుబ్బరాయుడు, బిజెపి ఉదయగిరి ఇన్‌ఛార్జ్ కదిరి రంగారావు, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జనసేనకులు జిల్లా కార్యదర్శి రవీంద్ర, హరినాథ్, రమేష్, సురేంద్ర, రవీంద్ర పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కాకర్ల సురేష్

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి కాంగ్రెస్ అభ్యర్థి పోటీ చేస్తున్న పూల చంద్రశేఖర్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నక్క శివయ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని కురిచెర్లపాడు, ఇస్లాంపేట, కసుమూరు, కందలపాడు, కనుపూరు దళితవాడల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.

పిడుగుపడి 40 గొర్రెలు మృతి

ప్రజాశక్తి-సీతారామపురం

పిడుగుపాటుకు గుర్రై 40 గొర్రెలు మృత్యువాత పడిన ఘటన రాత్రి మండలంలోని పడమటి రొంపిదొడ్ల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మంగళవారం రాత్రి కురిసినకాల వర్షానికి భారీ పిడుగు పడి పడమటి రొంపి దొడ్ల గ్రామానికి చెందిన దుగ్గినబోయిన నాగేశ్వరరావు, గేట్టినబోయిన తిరుపతయ్య, కోడె సురేష్, రోశయ్య, సెంబేటి కొండయ్య అనే రైతులకు చెందిన సుమారు 40 గొర్రెలు మృతి చెందాయి. రోజూలానే గొర్రెలను అడవుల్లోకి మేతకు తీసుకెళ్లి వచ్చామని, గొర్రె పిల్లలను ఒకచోట ఉంచి గొర్రెలను మరోచోట వేరు చేసే క్రమంలో వర్షం మొదలై భారీ వర్షంగా కురిసి పిడుగు పడిందన్నారు. పిడుగు ధాటికి గొర్రెలు అక్కడిక్కడే మృతి చెందాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

సీనియర్ జర్నలిస్ట్ గవిని చక్రపాణి 69వ జయంతి సందర్భంగా ఇందుకూరుపేట మండలంలోని కొత్తూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద వారి కుటుంబ సభ్యులు గవిని పాలేంద్ర జగదీశ్వరబాబు, మరుబోయిన రాధారాణి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లలితా మహేశ్వరి ఆశ్రమ పీఠాధిపతి రామాయణం మహేశ్వర స్వామి, మండల ట్రెజరర్ రమణరావు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 సంవత్సరాల పాటు విలేకరిగా నిస్పక్షపాతంగా చక్రపాణి సేవలందించారన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిత్యం ప్రజా సమస్యలపై పోరాడిన మహోన్నాత వ్యక్తి చక్రపాణి అని అన్నారు. గత 3సంవత్సరాల నుంచి చక్రాపాణి జయంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది రవి, శ్రీ సాయిరాం ఇంగ్లీష్ మీడియం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

90 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండలంలో మంగళవారం రాత్రి 90 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఓ వైపు పగటి ఉష్ణోగ్రతలతో ప్రజలకు ప్రజలకు అకాల వర్షం వాతావరణం చల్ల పరిచినట్లయింది. అకాల వర్షం కారణంగా వాగులు వంకల్లో నీరు చేరాయి. ప్రధాన సాగునీటి వనరైన గండిపాలెం జలాశయంలోకి సుమారు రెండు అడుగుల మేర నీరుచేరింది. అకాల వర్షానికి మండలంలోని కొండరాజుపల్లి గ్రామంలో సుమారు 45ఎకరాల్లో మినుము పంట దెబ్బతిన్నది. బుధవారం దెబ్బతిన్న మినుము పంటను మండల వ్యవసాయ అధికారి వి రవికుమార్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ శారద, రైతులున్నారు.

లుంబిని ఫౌండేషన్ ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నూతనంగా లుంబిని ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు ఫౌండర్ బచ్చల ప్రసాద్ చౌదరి తెలిపారు. మంగళవారం చేజర్ల మండలం కాకివాయి గ్రామంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలిపారు. మొదటగా తన స్వగ్రామమైన కాకివాయి గ్రామంలోని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి లుంబిని ఫౌండేషన్ సంబంధిత పత్రాలను స్వామి ఎదుట ఉంచి ఆశీర్వాదం తీసుకున్నారు. లుంబిని ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు దేవుడు తనకిచ్చిన సంపదలో కొంత ప్రజలకై వెచ్చించాలని దఢ సంకల్పంతో కలువాయి మండల కేంద్రంలో ప్రసాద్ చౌదరికి ఉన్న సొంత స్థలంలో కళ్యాణ మండపం, 24గంటలు అందుబాటులో ఉండే వైద్య సిబ్బందితో కూడిన 10 పడకల ఉచిత ఆసుపత్రి, ఉచిత వైద్యం ద్వారా ప్రజలకు పలు చికిత్సలు అవసరాల నిమిత్తం ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సమావేశంలో తెలిపారు. కార్యక్రమంలో శివాజీ యూత్ ఫౌండేషన్ ఫౌండర్ భాస్కర్ నాయుడు, గ్రామస్తులు కొమ్మి సుబ్బానాయుడు, స్వర్ణ రామచంద్రయ్య, వడ్లమూడి తిరుపతి, వడ్లమూడి భాస్కర్, ఫౌండేషన్ సభ్యులు దూడల సుధీర్, గ్రామస్తులు ఫౌండేషన్ కమిటీ సభ్యులున్నారు.

నారా రోహిత్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కావలి రూరల్

మాట్లాడుతున్న నారా రోహిత్

కావ్య క్రిష్ణారెడ్డి సంకల్పం, బాబు సూపర్ సిక్స్ పథకాలతో కావలిలో టిడిపి గెలుపు ఖాయమని సినీ నటుడు నారా రోహిత్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డికి మద్దతుగా నారా రోహిత్, కమెడియన్ రోలర్ రఘు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని ఆనేమడుగు, మొండి దిన్నెపాలెం, కట్టకిందపాలెం, బైనేటి వారిపాలెం, తాగేటివారి పాలెం, పంచాయతీలో మాజీ ఎంఎల్ఏ వంటేరు వేణుగోపాల్ రెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ గజమాల లతో వారికి ఘన స్వాగతం పలికారు. హారతులు పట్టి మహిళలు స్వాగతం పలికారు. భారీగా జనం విచ్చేయడంతో రోడ్లు కిక్కిరిశాయి. ఈ సందర్భంగా ఆనేమడుగు, మొండిదిన్నెపాలెం గ్రామాల్లో నారా రోహిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి లేదని మండిపడ్డారు. కావలి ఎంఎల్ఏగా కావ్య క్రిష్ణారెడ్డిని, నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. అనంతరం కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు కారణంగా ఇల్లు, స్థలాలు కోల్పోయే వారికి నష్టం జరగకుండా చూస్తానని, మీకు అండగా ఉండి, మీ స్థలాలు, పొలాల ఇబ్బందులను తొలగించే ప్రయత్నం తప్పక చేస్తానని హామీనిచ్చారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, అరాచక పాలన అంతమొందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 10యేళ్లుగా ఎంఎల్ఏ చేసిన అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. తుమ్మలపెంట రోడ్డుకు మోక్షం కల్పించలేదన్నారు. నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తున్నారని, రోడ్డు దుస్థితి కారణంగా ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రావెల్, మట్టి, ఇసుక ఎంఎల్ఏ దోపిడీ చేశారన్నారు. రోడ్లు, కరెంట్ లేవన్నారు. ఏ ఊరు ఎక్కడ ఉందో ఎంఎల్ఏకు తెలియదు కానీ, మంచి మట్టి ఎక్కడ దొరుకుతుందో మాత్రం చెప్పగలడని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతీ ఇంట సంతోషాలు వెల్లి విరుస్తాయని తెలిపారు. మాజీ ఎంఎల్ఏ వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కావలి కాలకేయుడు ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అని, ఆయన భరతం కావలి ప్రజలు పట్టాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, బిజెపి నాయకులు కందుకూరి సత్యనారాయణ, మామిడి వెంకటేశ్వర్లు, టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

నీటి తొట్టెలు ఏర్పాటు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని సరిహద్దు ప్రాంతంలో వెలసి ఉన్న వెలగొండ అటవీ ప్రాంతంలో వేసవిలో నీటి ఎద్దడితో అల్లాడుతున్న మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు బంధం పౌండషన్ వ్యవస్థాపకులు సగిలి జయరామిరెడ్డి బుధవారం నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు - ముంబై జాతీయ రహదారి అటవీ ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడడంతో మూగజీవాలు నీటి కోసం అల్లాడుతున్నాయి. గమనించిన బంధం ఫౌండేషన్ సభ్యులు సగిలి జయరాంరెడ్డి అటు ప్రాంతంలో నివసించే వివిధ రకాలైన పక్షులు కోతులు, కుక్కలు, అడవి ఆవులు, గేదెలు నీటి ఎద్దడితో తీవ్ర అవస్థలు పడుతుండడం గమనించి వాటి దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెలను ఏర్పాటు చేసి నీటిని నింపి మూగ జీవాలకు దాహర్తి తీర్చడానికి తనవంతు సహాయం చేస్తున్నానన్నారు. అంతేకాకుండా రోడ్డు వెంబడి ఆహారం కోసం అలమటిస్తున్న పలురకాల పండ్లు అందజేశారు.

పండ్లు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ముంగమూరు జాతీయ రహదారి పక్కన ఉన్న భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని పేద, దివ్యాగ, అనాథలకు సన్నిధి టీవీ ఎమ్‌డి గంగపట్ల దిలీప్‌కుమార్ బుధవారం పండ్లు, మిఠాయిలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ నిర్వాహకులు కట్టిపల్లి.భవానీ మాట్లాడుతూ దైవ సేవతోపాటు సామాజిక సేవలు చేస్తున్న సన్నిధి యాజమాన్యాని అభినందించారు. కార్యక్రమంలో మిత్రులు వడ్డే మధుసూదనరావు, ప్రేమ్‌నాథ్, కళ్యాణి తదితరులున్నారు.

కాకర్ల ప్రవీణ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-జలదంకి

టిడిపి మేనిఫెస్టోకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కావలి మాజీ ఎంఎల్ఏ వంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఉదయగిరి నియోజక వర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ఉదయగిరి లోకల్ అని మేకపాటి రాజగోపాల్ రెడ్డి నాన్‌లోకల్ అని వంటేరు తెలిపారు. బ్రాహ్మణక్రాకలో కాకర్ల సురేష్ సతీమణి ప్రవీణతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకర్ల సురేష్‌కు ఉదయగిరి నియోజకవర్గంలో ఓటుహక్కు ఉందని తెలిపారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఓటు హక్కు ఆత్మకూరు నియోజక వర్గం లేదా బెంగళూర్‌లో ఉందని తెలిపారు. ఎంఎల్ఏ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంచిసేవా భావం ఉన్న వ్యక్తి అని, ఆయనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ ఇంటింటా తిరిగి మహిళలకు బొట్టు పెట్టి భర్త కాకర్ల సురేష్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, వి జయచంద్ర రెడ్డి, పూనూరు భాస్కర రెడ్డి, కంచర్ల వినోద్ నాయుడు, మందపల్లి మాల్యాద్రి, జాజుల శివరామయ్య, మందపల్లి మదన్, గంట అశోక్, చెంచునాయుడు, మధుసూదన్ రావు, ఇండ్ల సుధాకర్, దేవరపల్లి కృష్ణారెడ్డి, జీలమూడి వేణుగోపాల్ రెడ్డి, జి.వినయ్‌కుమార్ రెడ్డి, మేకల.శ్రీనాథ్ రెడ్డి, వి.నందగోపాల్ రెడ్డి, కన్నుల మనోహర్, మానికల వెంకటేశ్వర్లు, మహేష్, శ్రీనివాసులు రెడ్డి, వి వెంకటేశ్వర రెడ్డి, వి.పాండురంగ రెడ్డి, డి.శ్రీనివాసులు రెడ్డి, ఎం.మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1

This may be published in Newspaper and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of Poll

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation &Ors VsUnion of India &Anr.)

Name and address of Candidate: **INTURI NAGESWARA RAO S/o Late INTURI SUBBARAO, 5-32, Nekunampuram Alias Pokur, Voletivaripalem Mandal, S.P.S.R.Nellore District, Andhra Pradesh State - Pin: 523113.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**

(Independent candidate should write "independent" here)

Name of Election : **Election to the Legislative Assembly of. ANDHRAPRADESH(State)**

*Name of Constituency: **_109-KANDUKUR Assembly constituency.**

I **INTURI NAGESWARA RAO**(Name of candidate) , a candidate for the above mentioned election, declare for public information the following details about the my criminal antecedents:

(A) Pending criminal cases

Sl.No.	Name of Court	Case No. and dated	Status of case (S)	Section (S) of Acts concened and brief description of offence (S)
1	Judicial First-class Magistrate, Addanki.	FIR No.220/2023 Martur P.S. Dt. 19-09-2023	Pending	Sec 143,188,341,&149 IPC Unlawful assembly,common object disobedience, wrongful restraint
2	ADDL Junior civil judge court, Kandukur	FIR NO. 122/2023 KANDKUR TOWN P.S, Dt.11-9-2023,	Pending	Sec 151 Cr.P.C Apprehension of commitment of offence
3	ADDL Junior civil judge court, Kandukur	FIR NO 104/2023 KANDUKUR TOWN P.S Dt 4/8/2023 C.C.No. 876/2023	Summons	Sec 341, 188 R/w 34 IPC, 30 PA-1861 unlawful assembly, ccom-mon object disobedience, wrongful restraint
4	ADDL Junior civil judge court, Kandukur	CRIME NO.99/2023 ULAVAPADU P.S Dt. 01/8/2023	Pending	Sec 341,506 R/W 34 IPC unlawful assembly, ccommon object disobedience, wrongful restraint
5	ADDL Junior civil judge court, Kandukur	FIR NO. 32/2023 KANDKUR TOWN P.S Dt. 17/2/2023 C.C.No. 927/2023	Summons	Sec 143,188,290, 341,&149 IPC Public nuisance unlawful assembly, wrongful restraint
6	ADDL Junior civil judge court, Kandukur	CRIME NO 6/2023 Dt. 7/1/2023 KANDUKUR TOWN P.S C.C.No. 189/2024	Summons	Sec 143,188,283, 286,R/w 149 IPC unlawful assembly,obstruction of public way, rash, negligent endanger to human life, disobe-dience, wrongful restraint
7	VII Add'l District & secessions judge court, ONGOLE	CRIME NO.203/2022 KANDUKUR TOWN P.S Dt. 28-12-2022 SC.SPL NO. 71/2023	Pending	Sec 304-II R/w 34 IPC R/w Sec 3 to 5 of SC,ST (prevention) act Causing death due to stamped in a road show and allegation of SC ST cast Atrocity
8	ADDL Junior civil judge court, Kandukur	CRIME NO. 156/2022 KANDKUR TOWN P.S Dt.25-08-2022 C.C.No. 167/2023	Pending	Sec 143,188,290, 341,&149 IPC Public nuisance unlawful assem-bly,wrongful restraint
9	ADDL Junior civil judge court, Kandukur	CRIME NO 49/2024 17-4-2024 KANDUKUR TOWN P.S	Pending	Sec 171 (E) IPC, & 123(3) R/w136(2) (b) of R.P.Act Allegation of bribe and using race, caste, community or language for thepurpose of seekingvotes.
10	ADDL Junior civil judge court, Kandukur	CRIME NO. 137/2013 KANDUKUR TOWN P.S. 13-07-2013	Pending	Sec 107 of Cr.P.C. Unlawful assembly, Apprehen-sion of commitment of offence
11	ADDL Junior civil judge court, Kandukur	CRIME NO.06/2020 KANDKUR TOWN P.S.	Pending	Unlawful assembly, Apprehen-sion of commitment of offence

(B) Details about cases of conviction for criminal offences

Sl.	Name of the court & Date (s) of orders	Description of Offences (s) & punishment imposed	Maximum punshment imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd./- INTURI NAGESWARA RAO
MLA CONTESTING CANDIDATE
109- KANDUKUR AC (AP)

మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

20 లక్షల ఉద్యోగాలు భర్తీ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసిపి పాలనలో నిరుద్యోగులు, యువత దగాపడ్డారని, టీడీపీ అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు ఐదేళ్లకు 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తారని, పరిశ్రమలు రప్పించడంతోపాటు అభివృద్ధికి బాటలు వేస్తారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడే విధంగా అద్భుత రాజదాని కావాలంటే మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించాలన్నారు.

కాకాణి పూజిత ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని గుడ్లూరు వారి పాలెంలో కాకాణి పూజిత, స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని సర్వేపల్లి ప్రజలు అభిమానిస్తున్న తీరు చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని కాలనీలలో తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రెయిన్‌లో నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు.

అవినీతిపరులను తరిమి కొట్టండి

ప్రజాశక్తి-కోవూరు

మాట్లాడుతున్న కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోవూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భూకబ్జాలకు పాల్పడే దోపిడీదారుల నుంచి రక్షణ పొందాలంటే అవినీతి పరుడైన ప్రసన్న కుమార్ రెడ్డికి బై బై చెప్పాలని కోరారు. కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డితో కలిసి బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని సాల్మన్ పురం, వడ్డిపాలెం, జెండాదిబ్బ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభలకు ప్రశాంతి రెడ్డికి అఖండ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయ్యాక కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మండల ంలో ఓ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజాస మస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తల పట్ల వివక్ష చూపుతూ పెన్షన్, రేషన్ కార్డులు లాంటి సంక్షేమ పథకాలు అందకుండా చేశారని రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అతీతంగా పేదరికమే అర్హతగా సంక్షేమ పథకాలు అందచేసామన్నారు. కోవూరు నియోజకవర్గ వాసుల కోసం తనింటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటా యన్నారు. ఒక ప్రజాప్రతినిధి ప్రజా ధనం ఆశించకుండా నీతి నిజాయతీగా ప్రజలకు ఎల్లవేళలా సేవ చేయాలో ఆచరణలో చేసి చూపిస్తానన్నారు. ప్రచార సందర్భంగా స్థానికుల విన్నపాలు విన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జెండాదిబ్బ శ్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాలుకు మరమ్మతులతో పాటు అంగన్‌వాడీ కేంద్రానికి భవనం నిర్మిస్తామన్నారు. టిడిపి అధికారంలోకొచ్చాక అమలయ్యే బాబు ష్యూరిటీ భవిషత్తు గ్యారెంటీ తదితర సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరించారు. . సైకిల్ గుర్తు పై ఓట్లేసి కోవూరు ఎమ్మెల్యేగా తనను ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

వైసిపి యువనేత, పార్టీ నెల్లూరు లోక్ సభ అభ్యర్థి విజయసాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి సమక్షంలో కొత్తూరు చింతోపు గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ నేత, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కటారి మస్తాన్, అతని అనుచరులు కుటుంబాలతో సహా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ ఎంపి, ఎమ్మెల్యేకు మద్దతుగా గ్రామంలో బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వెళ్లిన ఆమెను కలిసి మస్తాన్ అతని అనుచరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

కండువాలు కప్పుతున్న నేహారెడ్డి

డిగ్రీ పరీక్షల్లో 65 మంది విద్యార్థులు గైర్హాజరు

ప్రజాశక్తి-వెంకటాచలం

విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలలో బుధవారం జరిగిన పరీక్షల్లో 65మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్ మధుమతి తెలిపారు. ఉదయం జరిగిన డిగ్రీ ఐదవ, ఆరవ సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం688 మంది విద్యార్థులకు గాను 645మంది హాజరయ్యారు. 43మది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

వైసిపి యువనేత, పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి బుధవారం బుచ్చిరెడ్డి పాలెం పట్టణంలో తల్లి సునంద రెడ్డి, స్థానిక నేతలతో కలిసి బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేహారెడ్డి ప్రచారానికి ప్రజలు నుంచి విశేష స్పందన లభించింది. ఘన స్వాగతం పలుకుతూ, ప్రచారంలో ఆమె వెంట ప్రజలు స్వచ్ఛందంగా నడిచారు. కోవూరు అభివృద్ధికి మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు వివరించారు.

వైసిపికి మరో షాక్

ప్రజాశక్తి-మనుబోలు

మండలంలోని కొమ్మలపూడి ఎంపీటీసీ సభ్యురాలు గుండాల శిరీషా, వార్డు సభ్యురాలు గుండాల పెంచలమ్మతో పాటు 35 కుటుంబాలు వైసీపీకి రాజీనామా చేసి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. సర్వేపల్లిలో ఇక కాకాణి పనైపోయిందని. ఆయన చెప్పే కథలు నమ్మే రోజులు పోయాయంటున్న సొంత పార్టీ శ్రేణులు నీకో దండం బాబూ...అంటూ వైసీపీకి గుడ్ బై చెప్పేస్తున్నారని తెలిపారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నా క్లయింట్ అయిన **మావిళ్ళపల్లి చంద్రశేఖర్,** తండ్రి **మావిళ్ళపల్లి పప్పా నాయుడు,** నెం.29, 1వ ఫ్లోర్, 4వ క్రాస్, 1వ బి మెయిన్, యలనహల్లి మెయిన్ రోడ్, బేగూర్, బెంగుళూరు-560068,వారికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్డ్ **లింక్ డాక్యుమెంట్ నెంబర్ : 116/1982, 928/1989, 384/1992** (S.R.O. ఊతుకోట) **తేది: 17-03-2024**న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానము, జి.టి.రోడ్, నెల్లూరు వద్ద డాక్యుమెంట్స్ కవర్ పోయినది. ఎవరికైనా ఈ ఒరిజినల్ రిజిస్టర్ లింక్ డాక్యుమెంట్స్ దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలిపి తగిన పారితోషకం పొందగలరు.

కె. శ్రీనివాసులు, B.Com.,LLB.,
అడ్వకేట్
సెల్: **9290296011**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 208 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Pasupuleti Srinivasulu** and 4 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Pasupuleti Srinivasulu,** S/o **Sankaraiah,** Occ: Business., resident at D.No.16-9-186, Bank Colony, Near Green House Coffee Bar, Mutyalapalem-524003, SPSR Nellore District.
Opp-3. **Basani Anil,** S/o **Venkatesham,** Occ: Branch Manager, resident at Door No.24-6-146, 2nd Floor, Beside HDFC Bank, Saraswathi Nagar, Dargamitta, Nellore, SPSR Nellore District.
Opp-4. **Anapalli Hymavathi,** D/o **Rangaiah,** Occ: Accounts Officer., resident at Door No.24-6-146, 2nd Floor, Beside HDFC Bank, Saraswathi Nagar, Dargamitta, Nellore, SPSR Nellore District.
Opp-5. **Kotakonda Prabakar,** S/o **Narayana,** Occ: Regional Manager, resident at Door No.24-6-146, 2nd Floor, Beside HDFC Bank, Saraswathi Nagar, Dargamitta, Nellore, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే04-06-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **Kakarla Suresh Babu,** D.No.7-42, 2nd Floor, MSR Lorry Office Building, Tirumala Nagar, Vinjamuru, SPSR Nellore District, Pin Code: 524228.
Name of the Political Party : **TELUGU DESAM PARTY (TDP)**
Name of the Election : **ANDHRA PRADESH General Elections 2024**
Name of the Constituency : **123-Udayagiri Assembly Consistency**

I, **Kakarla Suresh Babu,** a candidate for the above mention election, declare for public information the following details above my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the P.S	Cr.No.& Section of Law	Date of FIR	Present Status of case
1.	Jaladanki P.S	FIR.No.30/2024 U/S171-H, 188, 283, 341 IPC, 32 PA -1861	02/04/2024	Pending

(B) Details about case of conviction for criminal offences.

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
-NA-	-NA-	-NA-	-NA-

Sd./- **(KAKARLA SURESH BABU)**
MLA CONTESTING CANDIDATE
123- UDAYAGIRI AC (AP)

'కోసూరు' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సర్వేపల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి కోసూరు నారాయణ గౌడ్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. నారాయణ గౌడ్ ఇప్పటికే తోటపల్లిగూడూరు, ముత్తుకూరు మండలాలను చుట్టేశారు. బుధవా రం మండలంలో నారాయణ గౌడ్ ఎన్నికల ప్రచారం ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సర్వేపల్లి నియోజ కవర్గ ప్రజలు తనను ఎంతగానో ఆ దరిస్తున్నారు. తనను గెలిపిస్తే సర్వే పల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగా ల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

Format C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018 of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **MULAM RAMESH,** S/o **Lakshmaiah,** H.No.28-9-707, Bheemathati Surendra Veedhi, Venkateswarapuram, Nellore, Nellore District, A.P.
Name of the Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
Name of the Election : **ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY -2024(GENERAL)**
Name of the Constituency : **NELLORE URBAN**

I, **MULAM RAMESH,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No.	Cr. No.	Sec. of Law	Police Station	Stage of the Case
1.	287/21	Sec.127, 342, 352, 323 r/w 34 IPC	Chinna Bazaar	Case is PT vide CC No.3553/23 in II AJMFC, Nellore.
2.	150/22	Sec.341, 269, 270, 188, 171-H r/w 149 IPC	Chinna Bazaar	Case is PT vide CC No.1365/24 in II AJMFC, Nellore.
3.	148/16	Sec.341. 143 r/w 149 IPC	Nawabpet	Case acquitted u/s 248 (1) CrPC in II AJMFC, vide CC No.2366/2016, Dt.07.12.2019.
4.	96/17	Sec.353, 341 r/w 34 IPC	Santhapet	Case is PT vide CC.No.6771/2021 in Hon'ble Special Mobile Court.
5.	341/21	Sec.341, 269, 270, r/w 34 IPC	Santhapet	Case is PT vide CC.No.1170/2022 in Hon'ble Special Mobile Court.
6.	133/17	Sec.143, 187, 341 353 r/w 149 IPC	Dargamitta	Case was acquitted u/s. 248 (1) CrPC by 5th AJMFC, Nellore on 14.05.2019 vide CC No.469/2018
7.	274/21	Sec.143, 341, 269, 270, 271, 290 r/w 149 IPC	Dargamitta	Case is PT vide CC.No.3267/2023 in 5th AJMFC, Nellore.
8.	59/16	Sec.143, 285, 341, 153-b r/w 149 IPC	Balaji Nagar	Case was acquitted u/s. 251 CrPC vide CC No.402/2016 by AJMFC, Nellore on 20.05.2018
9.	109/16	Sec 151 CrPC	TP Gudur	Preventive Arrest.

(B) Details about cases of conviction for criminal offences

Sl.	Name of the court & Date (s) of orders	Description of Offences (s) & punishment imposed	Maximum punshment imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd./-**MULAM RAMESH**
MLA CONTESTING CANDIDATE, NELLORE URBAN,
ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY -2024 (GENERAL)

'కృష్ణచైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : నెల్లూరు కష్ణ చైతన్య పీజీ కళాశాలలో పీజీ కెమిస్ట్రీ రెండో సెమిస్టర్ ఫలితాలలో యూనివర్సిటీ టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి, పర్వత రెడ్డి, రానా ప్రమోద్ రెడ్డి అభినందించారు. విద్యార్థులు ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు కషి చేసిన అధ్యాపకుల సేవలను వారు కొనియాడారు. డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి, పర్వత రెడ్డి రానా ప్రమోద్ రెడ్డి మాట్లాడారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన పీజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ రెండో సెమిస్టర్ ఫలితాలలో కష్ణ చైతన్య పిజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మొదటి స్థాయిలో నిలవడం ఎంతో సంతోషకరమన్నారు. పీజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ఫలితాల్లో కె. జ్ఞాన దీపిక 90 శాతం మార్కులు సాదించి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా, వి. శ్రావణి 87 శాతం మార్కులతో యూనివర్సిటీ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం గర్వ కారణమన్నారు. విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడానికి గల కారణం తమ కళాశాలలో నిర్వహిస్తున్న, క్లాస్ రూమ్ సెమినార్స్, అకాడమిక్ షెడ్యూల్, గెస్ట్ లెక్చరర్స్ టీచింగ్ దోహదపడుతున్నాయన్నారు. కళాశాల డీన్ జ్యోతి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

'వేమిరెడ్డి'పై విమర్శలు విడ్డూరం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి అభ్యర్థులపై కందూకూరు నియోజకవర్గ వర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర స్థాయిలో విమర్శిం చారు. కందుకూరు టిడిపి కార్యాల యంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తమ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు వారి లేదన్నాఉ. రాష్ట్ర సంపదను, వనరులను దోచుకోవడంలో ఫస్ట్ మార్కు సాధించిన వారు రాజకీయాల్లో మచ్చలేని వేమిరెడ్డిని విమర్శించడం విడ్డూ రంగా ఉందన్నారు. వేమిరెడ్డి డబ్బులు ఇచ్చి వైసిపి నేతలను కొంటున్నట్లు నిన్న ఉలవపాడులో మాట్లాడారని, ఓటమిని ముందే గ్రహించి వారు అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నట్లు అర్థమవు తుందన్నారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీను, గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, కంద్రా మాల్యాద్రి ఉన్నారు.

మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న 32 మంది పిల్లలకు నోట్ బుక్స్, స్టేషనరీ వితరణ చేయడం జరుగుతుంది.కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రధానోపా ధ్యాయులు నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేలటూరి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేడు పచ్చి పులుసు. వేదవ్యాస్ పుట్టిన రోజును సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.

గ్రంథాలయంలో తనిఖీ

ఉలవపాడు :ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో బుధవారం ప్రకాశం జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి వార్షిక తనిఖీ నిర్వహించారు. 2023 – 24 సంవత్సరానికి సంబంధించిన రికార్డులను, పరి సరాలను ఆమె పరి శీలించారు. గ్రంధపాల కులు కోటేశ్వరావుకు పలు సూచనలు చేశారు.

జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మాచ వరం గ్రామానికి చెందిన వైసిపి నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో జనసేన పార్టీలో చేరి ఎన్డిఎ కూటమికి మద్దతు తెలిపారు. నియోజ కవర్గ జనసేన ఇన్చార్జ్ పులి మల్లికార్జున్ ఆధ్వర్యంలో చదలవాడ నరేష్, శీలం విశ్వేశ్వరరావు, వెంకట్రావు, దండే కోటేశ్వరరావు, కూనపురెడ్డి హనుమంతరావు, శివయ్య, అనంత రాగయ్య, సిహెచ్. రాజబాబు, జింకా శ్రీకాంత్, శేషయ్య, యనకాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు సిపిఎం కృషి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు రమాదేవి

ప్రజాశక్తి నెల్లూరు

ప్రభుత్వ రంగ సమస్యల పరిరక్షణ కోసం కృషి చేసేది సిపిఎం మాత్రమే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని సత్యనారాయణ పురం, జాకీర్ హుస్సేన్ నగర్ తదితర ప్రాంతాల్లో సిపిఎం చేపట్టిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రెండు అవినీతిలో కూర్చునిపోయి ఉన్నాయన్నారు. పోలవరం ప్రాజెక్ట నిర్మాణానికి, రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్య ధోరణిత వ్యవహరించిందన్నారు. అటువంటి పార్టీకి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మద్దతు ఇవ్వడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేసిన ఈ మూడు పార్టీలకు ఈ ఎన్నికల్లో ఓటు అడిగి హక్కు కూడా లేదన్నారు. కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం భారత మాతను గౌరవించాలని ఓపక్క చెప్పుకుంటూ మహిళలపై దాడులకు పాల్పడుతున్న, వేధింపులకు గురి చేస్తున్న ఆ పార్టీ నాయకులను ప్రోత్సహించడం ఎంతవరకు న్యాయమన్నారు. ఈ ఘటనలపై దేశ ప్రధాని స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా సమస్యల పరిష్కారా నికి ప్రభుత్వంతో పోరాడుతూ ప్రతినిత్యం ప్రజల పక్షాన నిలిచే సిపిఎం, కాంగ్రెస్ పార్టీలకు ఓటర్లు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నెల్లూరు నగర అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా మూలం రమేష్ పోటీ చేస్తున్నా రని ఆయన ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం, పార్లమెంటు స్థానానికి గతంలో జిల్లా కలెక్టర్‌గా పని చేసిన కె.రాజు పోటీ చేస్తున్నారని ఆయన ఎన్నికల గుర్తు హస్తం పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

అనంతరం సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ మాట్లాడుతూ నగరంలో ప్రజా సమస్యల అనేకం ఉన్నా వాటిని పట్టించుకోకుండా, సమావేశాల్లో చర్చించకుండా అధికార పార్టీకి చెందిన 54 మంది కార్పొరేటర్లు కాలయాపన చేస్తున్నారన్నారు. గతంలో సిపిఎంకు చెందిన కౌన్సిలర్లు ఉన్న సమయంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఎన్నో సమస్యలు పరిష్కరించామన్నారు. ప్రస్తుతం నగరంలో డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉందని, తాగునీటి సమస్య ఉందని వాటి పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేసే సిపిఎం కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిట సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మూలి వెంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు, మస్తాన్‌బీ, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు అనిల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివిప్రసాద్, శాఖ కార్యదర్శి చిరంజీవి, నగర కమిటీ సభ్యులు నరసింహ, శాఖ సభ్యులు రాంబాబు, రఫీ, ఎస్.కె రవూఫ్, మద్రిపాడు మండల మహిళా శాఖ కార్యదర్శి ప్రమీల, వడ గంగరాజు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సత్యనారాయణపురంలో ప్రచారం చేస్తున్న మూలం రమేష్

'ప్రకాశం' ప్రొఫెసర్‌కు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ ఎలక్ట్రానిక్స్ విభాగానికి అదే మరో (పిహెచ్‌డి) డాక్టర్ కిరీటం దక్కింది. అసోసి యేట్ ప్రొఫెసర్ జి.సురేష్ ఈనెల నాలుగో తేదీన పి.హెచ్.డి అందుకని డాక్టర్ డిగ్రీకి అర్హులయ్యారు. చెన్నైలోని డాక్టరు ఎంజిఅర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుండి సురేష్ పి.హెచ్.డి సాధించారని కాలేజీ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ వెల్లడించారు. 'జన్ బేస్ డ్ హైబ్రిడ్ కంప్రెసన్ ఫర్ హైరేజ ల్యూషన్ ఇమేజెస్' అంశంపై మూడేళ్ల పాటు ఆయన చేసిన పరిశోధ నలకు పి.హెచ్.డి లభించిందని విజయ్ వివరించారు. దేశంలో ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ ఎంజీఆర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుంచి తమ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సురేష్ డాక్టరేట్ పొందడం తమకు గర్వకారణమని కరస్పా ండెంట్ కంచర్ల రామయ్య హర్షం వ్యక్తం చేశారు. ప్రకాశం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూ నికేషన్ విభాగం సహచర ప్రొఫెసర్లు, లెక్చరర్లు కాలేజీ ఎఓ వి. హరిబాబు సురేష్‌ను అబి .నందించారు.

జి సురేష్

వైసిపిలో పలువురు చేరిక

బుర్రా సమక్షంలో వైసిపిలో చేరుతున్న దృశ్యం

కందుకూరు : లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామం నుంచి ఆవుల సింహాద్రి, పెన్నా మల్లికార్జున, ఆవుల శ్రీను, ఆవుల కొండయ్య పి,హనుమంతరావు టిడిపిని వీడి బుధవారం కందుకూరు నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో వైసిపిలో చేరారు. వీరితో పాటు మొగిలి చర్ల గ్రామం నుంచి ఆవుల వారివి పది కుటుంబాలు,పెన్నా వారి పది కుటుంబాలు బుర్రా మధుసూదన్ యాదవ్‌కి మద్దతు తెలుపుతున్నామన్నారు.

కందుకూరు :కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు రెవెన్యూ కాలనీ నుంచి టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వారంతా బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో వైసిపి పార్టీ కండువా కప్పు కున్నారు. వీరిలో ప్రధానంగా తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర సెక్రెటరీ, నెల్లూరు పార్లమెంటు టిఎన్ఎస్ఎఫ్ ఇన్‌ఛార్జి చెన్నారెడ్డి వెంకటరమణ తన పదవికి రాజీనామా చేసి వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో చేరారు. . చెన్నారెడ్డి సరసమ్మ, బుడగ జంగాల నియోజకవర్గ నాయకులు లక్కే మాల్యాద్రి మాట్లాడారు. జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్ప వరకు కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు రేనమాల అయ్యన్న, కన్వీనర్ ఉచ్చులూరి రవీంద్ర , సీనియర్ నాయకులు జంగిలి థామస్ జంగిలి ఇశ్రాయేలు ఉన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు : టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయాన్ని కోరుతూ బుధవారం గౌడ సంఘం నాయకులు కోవూరు మండల పరిధిలోని మోడేగుంట, చెర్లోపాళెం గ్రామాల్లోని గమళ్లపాళెంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అన్ని కుటుంబాలు నూటికి 98శాతం సైకిల్ గుర్తుకే తమ ఓటని చెప్పారు. మిగిలిన 2 శాతం గౌడ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలతో నాయకులు మాట్లాడారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుడు దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంతి రెడ్డి గెలుపు తథ్యమనే సూచికలు అడుగడుగునా కనిపిస్తున్నాయని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ఎన్నుకంటే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి వీలవుతుందని చెప్పారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దాసరి మురళీ మోహన్, దాసరి శ్రీనివాసులు, దాసరి విజయ్, అన్నం వెంకటేశ్వరరావు, బండ్ల సుధీర్, యేనేటి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

మండలంలోని చలంచర్ల గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్య నేత కేశినేని శీనయ్య బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆయనకు హామీ ఇచ్చారు.

గుడ్లూరు : మండలం చినలాటరిపి పంచాయతీలోని అర్‌సి అగ్రహారంలో పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. గుండ్లపల్లి ప్రసాద్, కొమరగిరి పెదఅంకయ్య, నాగార్జున, నరసింహం, చినఅంకయ్య, సిసింద్రీ, కొండయ్య, ఇండ్ల మాల్యాద్రి, పోట్లూరి శ్రీను తదితరులు పార్టీలో చేరారు.గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పొన్నగంటి మాల్యాద్రి, శ్రీను, మాధవరావు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం :కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మండలంలోని పెదపవని ఎస్టి కాలనీ, ముత్యాలపాడు, ముత్తంవారిపాలెం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాల రావు ఆధ్వర్యంలో ముత్యాలపాడు నాయకులు,టిడిపి శ్రేణులు నాగేశ్వర రావుకు ఘన స్వాగతం పలికారు. ముత్యాలపాడు గ్రామా నికి చెందిన కొండూరు ప్రసాద్, కొండూరి అశోక్, గంగవరపు పిచ్చి నాయుడు, కొండపునాయుడు, వెంకటే శ్వర్లు, ఇంటూరి నాగేశ్వరరావు సమ క్షంలో టిడిపిలో చేరారు. ప్రచారంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యల్లావుల మాధవ, పెద్దపవని గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

లింగసముద్రం మండలంలో..

తండ్రి గెలుపుకోసం తనయుడి ప్రచారం

కందుకూరు నియోజవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు విజయం కోసం ఆయన తనయుడు సందీప్ ఎన్నికల ప్రచారం చేశారు. బుధవారం ఉదయాన్నే కందు కూరు పట్టణంలోని కోటేశ్వర థియేటర్, మార్కెట్ సెంటర్లలో చిరువ్యాపారస్తులు, రోజువారి కూలీలు, కొనుగోలుదారులను పలకరిస్తూ ప్రచారం చేశారు.ఆయన వెంట పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను ఉన్నారు.